
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం 20
జనవరి 2025



## ప్రజలందరికి ఇన్ టైమ్‌లో సేవలందించాలి



# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి
- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



## కోలాహలాంగా
# ప్రారంభమైన పోలీసు క్రీడా పోటీలు

క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.



## మధిర ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు
# 10 కోట్ల రూపాయలు మంజూరు

మధిర బస్టాండ్ ఆధునీకరణ కోసం తెలంగాణ ఆర్టీసీ బోర్డు 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకి ఆమోదం తెలిపింది. శనివారం హైదరాబాదులో జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మధిర సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా మధిర బస్టాండ్ ఆధునీకరణకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర బస్టాండ్ ఆధునీకరణకు10 కోట్ల రూపాయల నిధులు



# కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పు

**హైదరాబాద్** : కింది మీద పడి పదేళ్ల తర్వాత పార్టీ పవర్‌లోకి వచ్చింది. వన్ ఈయర్ పాలన కూడా కంప్లీట్ అయింది. అయినా పార్టీ పరంగా ఏదో లోటు ఉందని భావిస్తోందట హస్తం పార్టీ హైకమాండ్. పార్టీలో ప్రక్షాళన చేయాలని ఫిక్స్ అయ్యారట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పులు, చేర్పులు మొదలు పెడుతారని చర్చ జరుగుతోంది. త్వరలోనే టీపీసీసీ పూర్తిస్థాయి కార్యవర్గ ఏర్పాటు చేస్తారట. అంత కంటే ముందే ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని తప్పిస్తారన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి కూడా 4 నెలలు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు పీసీసీ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. గతంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు నియమించిన పాత కార్యవర్గమే కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నించినప్పటికీ అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాలేదట. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులంతా ఇంకెప్పుడు ఢిల్లీ పెద్దల నుంచి అనుమతి లభిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారట. ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత దేశవ్యాప్తంగా పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందట హైకమాండ్. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టిన అధిష్టానం పెద్దలు..ముందుగా చాలా రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇంచార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా త్వరలోనే భారీ మార్పులు, చేర్పులు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారట. అయితే పీసీసీ ప్రక్షాళన కంటే ముందు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని మార్చాలని అధిష్టానం భావిస్తున్నట్లు టాక్. దీపా దాస్ మున్షీని తప్పించాలని ఢీల్లీ పెద్దలు




నిర్ణయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్‌మున్షీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నారట. అధికార పార్టీకి ఇంచార్జ్‌గా ఉన్న దీపా దాస్ మున్షి వ్యవహరించే తీరు ఇది కాదన్నది మెజార్టీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది. పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆమె ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారట నేతలు. ఎన్నికల సమయంలో కొంతమందికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారని, ఇప్పుడు కూడా మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు నచ్చిన కొన్ని పేర్లను తెర మీదకి తెస్తున్నారంటూ సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పేయడం పార్టీలో చర్చనీయాంశమైంది. పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా..దీపా దాస్ మున్షి తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి సహా, మంత్రులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో దీపా దాస్‌కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని అంటున్నారు. అందుకే ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం లోపించిందని నేతలు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ నేతలు వరుసగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీ పెద్దలు కూడా దీపాదాస్ తీరుపై నివేదిక తెప్పించుకున్నారని తెలుస్తోంది. అందులో భాగంగానే మొన్న గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా హాజరయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీని తప్పించి..తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రక్షాళన మొదలుపెడుతామని ఢిల్లీ నుంచి సంకేతాలు వస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని..ఆశల పల్లకిలో ఉన్నారు ఆశావహులు. అయితే దీపాదాస్ మున్షిని తప్పిస్తారా ఒకవేళ తప్పిస్తే ఇంచార్జ్‌గా రాబోయే నేత ఎవరనేది ఆసక్తిరేపుతోంది.

# హ్యాట్సాఫ్ హైదరాబాద్ మెట్రో

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. కొన్ని ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గంటలకొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి. అత్యవసర సమయాల్లో నగరంలోని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుకోవటం చాలా కష్టమైన పని. అంబులెన్స్ వంటి ఎమర్జెన్సీ వాహనాలు సైతం వేగంగా వెళ్లలేని పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో హైదరాబాద్ మెట్రో ఓ వ్యక్తికి ప్రాణం పోసింది. గ్రీన్ ఛానెల్ ద్వారా మెట్రోలో గుండెను తరలించటంతో వ్యక్తి ప్రాణం నిలిచింది. ఎల్బీనగర్ నుంచి లక్డీకపూల్ వరకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి సకాలంలో గుండె మార్పిడి చేయటంతో వ్యక్తికి పునర్జన్మను ప్రసాదించినట్లయింది. వివరాల్లోకి వెళితే.. జనవరి 17న రాత్రి 8-9 గంటల సమయంలో ఒః నగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావటంతో అతడి అవయవదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. లక్డీకపుల్‌లోని గ్లెనీగల్స్ గ్లోబల్ హాస్పిటల్‌లో ఓ వ్యక్తి హృదయ సంబంధిత సమస్యలతో బాధపడుతుండటంతో అతడికి దాత గుండెను అమర్చాలని డాక్టర్లు భావించారు. అయితే ఎల్బీనగర్ నుంచి గ్లెనీగల్స్ ఆసుపత్రికి గుండెను తరలించటం సవాల్‌గా మారింది. ఈ దారిలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. సకాలంలో గుండెను తరలించకపోతే ఉపయోగం ఉండదు. దీంతో హాస్పిటల్ సిబ్బంది ఎల్బీనగర్ మెట్రోను ఆశ్రయించారు. వ్యక్తి ప్రాణం కాపాడేందుకు సహకరించాలని కోరారు. దీంతో వేగంగా స్పందించిన మెట్రో అధికారులు.. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో ఎల్బీనగర్



నుంచి లక్డీకపూల్ వరకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. మె?త్తం ఎల్బీనగర్ నుంచి 13 స్టేషన్లు.. 13 కిలోమీటర్లు.. 13 నిమిషాల్లో లక్డీకపూల్ హాస్పిటల్‌కు గుండెను చేర్చారు. వ్యక్తి ప్రాణాలను రక్షించే క్రమంలో క్లిష్టమైన సమయాన్ని ఆదా చేశారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో అధికారులు ప్రకటన విడుదల చేశారు. అత్యవసర సేవలకు మద్దతు ఇవ్వడానికి ఒడు మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ఉపయోగించుకోవడం ద్వారా హైదరాబాద్ మెట్రో సమాజ సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. హైదరాబాద్ మెట్రో ప్రతినిత్యం లక్షల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. ట్రాఫిక్ రద్దీ లేకుండా నగరం ఓ మూల నుంచి మరో మూలకు చేరుకునేందుకు చాలా మంది మెట్రోను ఆశ్రయిస్తుంటారు. ప్రతి నిత్యం ఎల్బీనగర్-మియాపూర్, ఎంజీబీఎస్-జేబీఎస్, నాగోల్-రాయదుర్గం మూడు కారిడార్లలో దాదాపు 5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తున్నారు. మెట్రోకు ఉన్న ఆదరణ దృష్ట్యా ఫేజ్-లో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది.

# కాంగ్రెస్ అంటేనే రైతుల ప్రభుత్వం మట్టా.

-ఎత్తిపోతల పథకంతో 3700 ఎకరాలకు పంట నీరు.



సత్తుపల్లి జనవరి19 ప్రజా జ్యోతి.

వేంసూర్ మండల పరిధి లోని ఎర్రసాని బంజర్ లో గల గుడూరు ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ట్రయల్ రన్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 3700 ఎకరాలకు, రైతులకు సాగునీరు అందుతుందని, ఆ ప్రాంతమంతా పచ్చగా, సస్యశ్యామలంగా తయారవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని,రైతు అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. రైతు అభివృద్ధి పదంలో ఉంటేనే దేశం,రాష్ట్రం అంతా బాగుంటుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ లోటు రానివ్వకుండా రుణమాఫీ,రైతు బోనస్, వంటి కార్యక్రమాలు ముందుగా అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయలు సోమిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలాంగా ప్రారంభమైన పోలీసు క్రీడా పోటీలు









-క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి :పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజంప్, లాంగ్జంప్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 4 x 400 రిలే, 4 x 100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరకవ్యాయమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్ధ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఎదుగుదల ఓర్వలేవ

-తాత మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు 10 కోట్ల రూపాయలు మంజూరు

**-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నిధులు మంజూరు**

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

మధిర బస్టాండ్ ఆధునీకరణ కోసం తెలంగాణ ఆర్టీసీ బోర్డు 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకి ఆమోదం తెలిపింది. శనివారం హైదరాబాదులో జరిగిన ఆర్టీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మధిర సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా మధిర బస్టాండ్ ఆధునీకరణకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర బస్టాండ్ ఆధునీకరణకు10 కోట్ల రూపాయల నిధులను ఆర్టీసీ బోర్డు మంజూరు చేశారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన మధిర పట్టణంలో 1984 ఏప్రిల్ 25న మధిర బస్టాండ్ నిర్మాణానికి ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న బస్టాండ్ 1990 అక్టోబర్ 26న ఆనాటి రవాణా శాఖ మంత్రి మొక్కపాటి వెంకటేశ్వరావు ప్రారంభోత్సవం చేశారు. తెలంగాణ ఏపీ సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గం వ్యవసాయ, వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుంది. ఇరు రాష్ట్రాల ప్రజలు మధిర నియోజకవర్గం నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు. కేవలం ఆరు ప్లాట్ ఫామ్ లతో నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన మధిర బస్టాండ్ ను డిప్యూటీ సీఎం ఆధునీకరణ చేయాలని ఆలోచనతో 10 కోట్ల రూపాయలు నిధులు మంజూరు



చేయించారు. ఈ పది కోట్లతో ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను తొలగించి దాని స్థానంలో రెండున్నర ఎకరాల్లో మధిర బస్టాండ్ గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి అంతస్తు నిర్మాణం చేయనున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో సిమెంట్ రోడ్లు, ప్రహరీ గోడ, ఆర్ఓ ప్లాంట్ నిర్మాణం చేయనున్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రభ ఆర్టీసీ ఖమ్మం ఇంజనీరింగ్ విభాగం ఈఈని వివరణ కోరగా మధిర ఆర్టీసీ ప్రాంగణం నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ బోర్డు సమావేశం తెలిపిందని తెలిపారు. మధిర బస్టాండుక్కు నిధులు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కు మధిర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలందరికి ఇన్ టైమ్ లో సేవలందించాలి

**-మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్**

**పాలేరు జనవరి 19 ప్రజా జ్యోతి**

మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలందరికి ఇన్ టైమ్ లో సేవలందించాలని కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ సూచించారు. కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రాన్ని తహసీల్దార్ కరుణశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటర్ లోని రెవెన్యూ యాప్ లను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులను ఆన్ లైన్ చేశారని మీసేవ కేంద్రం ఇంచార్జ్ ఐతగాని రమేష్ ను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మీసేవ కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పథకాల గురించి అవగాహన కల్పించాలని, సమస్యను అడిగి తెలుసుకుని, ఆ సమస్య పరిష్కారం అవుతుందా..? లేదా వాళ్ళకు అర్థమైయ్యేటట్లు చెప్పాలని సూచించారు. అలాగే ఆన్ లైన్ లో చేసిన ఫామ్ ను కచ్చితంగా ఆయా కార్యాలయాల్లో ఇవ్వాలని, దరఖాస్తు చేసిన తరువాత నెలల తరబడి పెండింగ్ ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని తెలిపారు. ఆన్ లైన్ చేసిన దరఖాస్తులను ఇన్ టైమ్ లోనే పూర్తి



చేస్తామన్నారు. మీసేవ కేంద్రాల్లో చాలా చోట్ల దరఖాస్తు దారుల నుంచి ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నట్లు ఇతర ప్రాంతాల నుంచి ఆరోపణలు ఉన్నాయని, అలాంటి పరిస్థితి మన మండలంలో రావోద్దని అన్నారు. అందుకే ప్రతి మీసేవ కేంద్రం నిర్వాహకులు కచ్చితంగా బాధ్యతగా, జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.

# జీవన సార తత్వాన్ని సమాజానికి బోధించిన కవి వేమన.

**-ప్రభుత్వం వేమన జయంతిని నిర్వహించాలి.**

**-సత్తుపల్లి లో వేమన జయంతి వేడుకలు.**

**సత్తుపల్లి జనవరి19 ప్రజా జ్యోతి.**

వేమన తన పద్యాలతో తెలుగు భాష వ్యాప్తికి , సమాజ పురోగతికి తోడ్పడిన ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు ఆదివారం పట్టణంలో లో జరిగాయి.వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పుష్ప మాలాలంకరణ చేసి నివాళి ఘటించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన శతక పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు. సృజన నిర్వాహకులు మధుసూదన రాజు, రామకృష్ణ మాట్లాడుతూ వేమన పద్యం తెలియని వారు సమాజంలో లేరంటే అతిశయోక్తి లేదన్నారు. వేమన పద్యాలు జీవితసత్యాలు,సువర్ణాక్షరాలుగానే కాక అనేక జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలను చూపు తున్నాయన్నారు.పద్యాలను నేర్చుకోవడం వలన నైతిక, మానవీయ విలువలు,జ్ఞాపక శక్తి పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థి దశనుండి వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవాలని కోవాలని సూచించారు. ఈ దిశగా కృషి చేస్తున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతి సంవత్సరం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వేమన జయంతిని నిర్వహించాలని సమావేశంలో ప్రభుత్వానికి సూచించారు.పద్య పఠన విజేతలకు బహుమతులు అందచేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శైలజ,మణి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక

**-విలేకరుల సమావేశంలో తహసిల్దార్ వెల్లడి**



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్ఠాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ రాంబాబు తెలిపారు ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 23 వరకు మున్సిపాలిటీలో వార్డుల వారీగా, మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలో నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు పంపిణీ రేషన్ కార్డులు పంపిణీ అనే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అన్నారు. కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1190 మందికి, మున్సిపాలిటీలో 756 మందికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అన్నారు.రైతు భరోసా ఈ పథకం ద్వారా పంట చేసిన రైతులకు రెండు విడతల్లో సంవత్సరానికి 12, వేలు అందించడం జరుగుతుంది అన్నారు. మండలంలో మొత్తం 40 వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది ఎకరాల పంట ఉన్నట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోస ఈ పథకం కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండి, 2023 - 24 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు సార్లు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్ళి సర్వే చేయడం జరిగింది అన్నారు.

# శ్రీదేవి ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**పాలేరు జనవరి19 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీ నాయుడుపేట కు చెందిన పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీదేవి ఇటీవల అపెండిసైటిస్ ఆపరేషన్ తో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకొని సురేష్ నాయక్ ఆదివారం వెంటనేఆస్పత్రికివెళ్లివారినిపరామర్శించారు.వారికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు.పద్మ చారి,మున్సిపాలిటీ నాయకులు కల్లెం శేష్ రెడ్డి, కొక్కు రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు రగ్గులు పంపిణి

-నవ చైతన్య స్వచ్ఛ0ద సేవా సంస్థ



పెనుబల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి :

పెనుబల్లి మండలం రంగారావు బంజర గ్రామంలో పేద, హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు సత్తుపల్లి కి చెందిన నవ చైతన్య స్వచ్ఛ0ద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నరసింహారెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ సమాజంలోని పేద బడుగు వర్గాలకు చేసే సేవ మాధవ సేవతో సమానము అన్నారు. 2018 నుండి సంస్థ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన ఆర్థిక సహాయం 15,000 రూపాయలు నవభారత్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి దుద్దేపూడి గ్రామానికి చెంది ప్రస్తుతం అమెరికా కి చెందిన వాన్ డెర్బల్ట్ యూనివర్సిటీ లో డ్రగ్ సైంటిస్ట్ గా పని చేస్తున్నా డాక్టర్ నాగరాజు మిరియాల సంస్థకు అందించారు. వారిని సంస్థ ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో సంస్థ కార్యవర్గ సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ రామారావు, బొల్లిపోగు సురేష్, మాదిరాజు పుల్లారావు, సురేంద్ర సింగ్, బోలె పాషా తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన రైతులు



తల్లాడ, జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్):

తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పట్టాదారు పాసుపుస్తకాలకు ఆన్లైన్ చేయడంపై తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామ రైతులు ఆదివారం రాత్రి తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సీ కాలనీలోని కాంపాటి జమలయ్య ఇంటి వద్ద రైతుల నుండి నగదును తీసుకొని పట్టాదారు పాస్ పుస్తకాలకు ఆన్లైన్ చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులు ఆన్లైన్ చేస్తున్న వ్యక్తిని ప్రశ్నించగా తల్లాడ తహసిల్దార్ ఆదేశాల మేరకు అన్నారుగూడెం వీఆర్ఏ రమేష్ తో పాటు ఇరువురు కలిసి ఆన్లైన్ చేపడుతున్నట్లు తెలిపారు. సంఘటన వద్దకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ వచ్చి రైతులతో మాట్లాడి ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలకు సమాచారం లేకుండా రెవెన్యూ అధికారుల ఆదేశాలు మేరకు ఆన్లైన్ చేయడంపై ఆగ్రహించారు. అనంతరం తల్లాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు





-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

-ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి

-పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన

-గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది

-ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు



వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలన లో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మట్టా

కల్లూరు జనవరి 19(ప్రజా జ్యోతి):

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు కు చెందిన తురక సుబ్బారావు,దుర్గ కుమార్తె అన్నప్రాసన వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ ఏనుగు సత్యంబాబు,ఆలకుంట నరసింహారావు,బైర్ల కాంతారావు, పెద్దబోయిన శ్రీను,మాజీ సర్పంచ్ మోహన్ నాయక్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జొన్నల గడ్డ మెమోరియల్ నేస్తమ్స్ క్రికెట్ టోర్నమెంట్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఆదివారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో జొన్నల గడ్డ మెమోరియల్ నేస్తమ్స్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ 48వ డివిజన్ మాజీ బి. ఆర్.ఎస్ జిల్లా నాయకులు కార్పొరేటర్ తోట రామారావు, పి ఎస్ ఆర్ యూత్ టౌన్ ప్రెసిడెంట్ దుంపల రవికుమార్ , ముగింపు సందర్భంగా గెలుపొందున షీల్డ్ ని ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమం అతిథులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ నేటి యువత పూర్తిగా చదువులకే పరిమితమవుతున్న సందర్భంలో ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించి వారిని శారీరకంగా మానసికంగా ఎంతో అభివృద్ధి చెందటానికి ఉపయోగపడతాయని. కావున ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించటం యువతకు శుభ సూచకమని తెలియజేశారు. టోర్నమెంటు విజేతలు మొదటి బహుమతిగా హుస్సేన్ లెవెన్ టీం గెలుపొందింది గెలుపొందిన వారికి తోట రమేష్ 20,000 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి టిఆర్ఆర్ 11 గా గెలుపొందింది వారికి ఎస్.కె అబ్దుల్ రెహ్మాన్ 12,000 వేల రూపాయల బహుమతులను ప్రధానం చేశారు. యువతను ఉత్సాహ పరుస్తున్న జొన్నలగడ్డ హరీష్ మెమోరియల్ నేస్తం క్రికెట్ టోర్నమెంట్ కి అభినందన తెలుస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఇంకా అనేక టోర్నమెంట్లను నిర్వహించాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సభ కంటే ముందు ఒక నిమిషం మౌనం పాటించారు తదనంతరం బహుమతి ప్రధానోత్సవం చేసినారు ఈ కార్యక్రమంలో నిర్వహణ టోర్నమెంట్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి టి ఆర్ ఆర్ హాస్పిటల్ రన్నర్స్ కెప్టెన్ గా తోట రమేష్ కుమార్ వహించారు విన్నర్స్ గా హుస్సేన్ వివరించారు ఈ కార్యక్రమాని జయప్రదం చేసిన స్థానిక ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు.

# రేషన్ కార్డుల విషయంలో సందేహాలు వద్దు అర్హులందరికీ విడతల వారీగా మంజూరి

**-తహసిల్దార్ పీ.వీ రామకృష్ణ**

**తిరుమలాయపాలెం, ఆదివారం 19, ప్రజా జ్యోతి :**

రేషన్ కార్డుల విషయంలో మండల ప్రజలు సందేహాలు, అపోహాలకు గురికావద్దని తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ పీ.వీ రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రేషన్ కార్డుల గురించి చాలామంది ఫోన్ ద్వారా సందేహాలు అడుగుతున్నారని, కుల గణన డేటా ద్వారా 1529 మంది, పెండింగ్ రేషన్ కార్డుల నమోదు, గతంలో మీ సేవ కేంద్రంలో పాత కార్డుల నమోదు, కొత్త కార్డుల కొరకు 1639, తహసిల్దార్ లాగిన్ నందు 837, డి సి ఎస్ ఓ ఖమ్మం నందు 876 మొత్తం 3352. అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ జరుగుతుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇది నిరంతర ప్రక్రియ అని, అదేవిధంగా రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాల పై సందేహాల నివృత్తి కొరకు తహశీల్దార్ కార్యాలయం నందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో జనవరి 21 నుండి జనవరి 23 వరకు గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామసభలు నిర్వహణ జరుగుతుందని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. మండల సమస్యల పరిష్కారంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ బెష్ మండల రెవిన్యూ పరిధిలోని




తహసీల్దార్ కార్యాలయానికి చేరిన ఏ సమస్య అయినా ప్రభుత్వ భూముల ఆక్రమణ, రెవెన్యూ పరిధిలోని పలు ధ్రువపత్రాలైన, మండలంలోని మీసేవ సెంటర్లను తరచుగా సందర్శిస్తూ సూచనలు అందిస్తూ విధి నిర్వహణలో బాధ్యత కలిగి సత్వర పరిష్కారాన్ని అందించడంలో, గత సంవత్సరం వరద బీభత్సంతో రాకాసి తండా, మండలంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురికాగా తాసిల్దార్ పీవీ రామకృష్ణ సేవలు అమోఘమని మండల ప్రజలు, రాజకీయ నాయకులు కొనియాడుతున్నారు.

# తంబూరి దయాకర్ రెడ్డి ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావ శివరామకృష్ణ

**తిరుమలయపాలెం, జనవరి 19, ప్రజా జ్యోతి :**

పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా తనను ఎంపిక చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ని సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, తాటికొండ కిరణ్, రవికుమార్, కర్నాటి శ్రీను, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, ఇస్లావత్ రవి, పోట్ల ప్రవీణ్, రామ్ రెడ్డి, షేక్ సైదా, చందు, కృష్ణ, సిమ్లా నాయక్, జడల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి సహాయ సహకారాలు ఐ ఎన్ టి యు సి.



**సత్తుపల్లి జనవరి19 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం ఏరియాలో ఐ.ఎన్.టి.యు. సి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మా యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హక్కులు సాధించుకున్నది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రెటరీ జనరల్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా, ఉద్యోగుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు వరకు సాధించామని,ప్రైవేటు ఓబి రిమూవల్,కంపెనీలో స్థానికులకు 80% ఉద్యోగాలు, సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఏర్పాటు చేశామని,నూతనంగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు సెలవులు ఇప్పించామని,అప్రెంటిస్ ట్రైనింగ్ ఉద్యోగులకు ఎక్కడ వారికి అక్కడే ట్రైనింగ్ ఇచ్చే విధంగా యజమాన్యాన్ని ఒప్పించామని తెలియజేశారు. ఐ ఎన్ టి యు సి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల,ఉద్యోగులు అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని తెలిపారు. యూనియన్ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమ,ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,రావి నాగేశ్వరావు,పోషం శ్రీనివాస్, కొమరయ్య, ప్రసన్న,రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, చెన్నకేశవరావు,సీతారాం, , పొట్టి కిరణ్, రెడ్డి,రాజు,శ్రీధర్,బాలకృష్ణ, సురేష్,మురళి,భాషా, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , లక్ష్మణరావు , శ్రీనివాస్ , నజీర్, మోహన్,మహేష్,యాకూబ్, రాము,షరీఫ్,రమేష్ తదితరులున్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి

**జనవరి 19, ప్రజా జ్యోతి :**



అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని అన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లో నే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్ళీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ కాలయాపనకు నిదర్శమని అన్నారు. ఈ సంవత్సర కాలం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు విసిగిపోయారని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు 2025



**పెనుబల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి:**

పెనుబల్లి మండలం ముత్తగూడెం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు 2025 లో భాగంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయశాంతి ఆధ్వర్యంలో డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. డ్రైవర్ల చే రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు. డ్రైవర్లు రోడ్డుపై వాహనాలు నడుపుతున్న సమయంలో వ్యాల్యూడ్ డ్రైవింగ్ లైసెన్స్ తోపాటుగా వాహనం యొక్క ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ జిరాక్స్ పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరమని అలా చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. డ్రైవర్లు వాహనం నడుపుతున్న సమయంలో మూల మలుపులవద్ద, ఓవర్టేక్ చేయు సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి నిర్మల తో పాటు సిబ్బంది సీతారాములు, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందించాలి



**జనవరి 19, ప్రజా జ్యోతి :**

పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందించాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నల్లగొండ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ బంటు జనార్దన్ జి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణకు రాష్ట్రీయ స్వయం సేవక్ నల్లగొండ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ బంటు జనార్ధన్ జి ముఖ్యఅతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తరగతి గదుల్లో పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను కూడా బోధించాలని తదనుగుణంగా వారిలో దేశభక్తి మరియు జాతీయ భావాలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాలక్ డాక్టర్ దాచేపల్లి సుధీర్ జీ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ దండ మురళీధర్ రెడ్డి, టి పి యు ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేష్, శ్రీధర్ , సంతోష్ కుమార్, జితేందర్ రెడ్డి ,శ్రీదేవి, శ్రీనివాస్ రెడ్డి, రామినేని శ్రీనివాస్, శైలజ ,సోమశేఖర్ , శ్రీనివాస్ రావు , నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇసుకాసురుల ఆగడాలకు అడ్డు కట్ట వేసేది ఎవరు.





**-అన్నానికి బదులుగా ఇసుక బుక్కుతున్న మంత్రి మనుషులు..**

**-తెల్లవారి నాలుగు గంటలకు మొదలై ఉదయం పదిగంటలతో ఇసుక రవాణా ముగుస్తుంది**

**-పట్టించుకోని ప్రభుత్వ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు.**

**-కాకరవాయి సరిహద్దు గ్రామం ముజాహిద్ పురం నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక రవాణా**

**-మా ఇసుక మా ఇష్టం మమ్మల్ని ఆపేదెవరు ఇసుక మాదే అధికారం మాదే.**

**-మాదే రాజ్యం అంటున్న ట్రాక్టర్ యజమానులు**

**తిరుమలాయపాలెం, జనవరి 19, ప్రజా జ్యోతి :**


ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని సరిహద్దు గ్రామాలైన కాకరవాయి, ముజాహిద్ పురం సరిహద్దు గ్రామాలు పాలేరు ఏటి నుండి ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారు, అడ్డు అదుపు లేకుండా రోజు పదుల సంఖ్యలు ట్రాక్టర్లు ఇసుకను సరిహద్దు గ్రామాలైనటువంటి తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం వరకు, అటు మరిపెడ బంగ్లా వరకు, ఇటు సూర్యాపేట జిల్లా కొన్ని గ్రామాలకు ఏటి నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు వారి ఇష్టానుసారంగా ట్రాక్టర్ యజమానులు కొంతమంది ప్రభుత్వాధికారుల అండదండలతో ఈ వ్యాపారం సాగిస్తున్నట్టుగా ఇక్కడ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఉదయం 4 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు వారు అనుకున్న టార్గెట్ల ప్రకారం ఏటి నుండి బండ్లు లోడ్ చేసుకొని కాకరవాయి గ్రామంలో నుండి ఎటు వెళ్లవలసిన ట్రాక్టర్లు అటువైపుగా వెళ్ళిపోతున్నాయి కానీ ప్రతి అధికారి కూడా ఈ దృశ్యాన్ని చూసి వదిలేస్తున్నారు తప్ప పట్టించుకోవడం లేదు. రేపు గ్రామంలో చుట్టుపక్కల గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు గనుక వచ్చి గ్రామాలలో పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఉంటే వారి ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకలేని పరిస్థితి ఏటిలోని అడ్డుకట్టగా ఉన్నటువంటి చెక్ డాములు సైతం బీటలు బారే విధంగా ఇసుక తరలించడం జరుగుతుంది. గత నైజాం కాలంలో కట్టిన రౌతు కోళ్ల చెక్ డాం ఇక్కడ కాకరవాయి గ్రామానికి, ముజాహిద్ పురం గ్రామానికి, కూడలి గ్రామానికి, నర్సింపురం గ్రామానికి, సోలిపురం గ్రామానికి ఈ చెక్ డాం ద్వారా రెండువైపులా పిల్ల కాలువలు తీసి ఆ కాలువల ద్వారా నీటిని మళ్లించి గ్రామాలకు నీటిని అందించిన రోజులు గతంలో ఉన్నాయి కానీ ఈ ఇస్కాసురులు ఇసుకలు తోడటం వలన ఇప్పుడు ఆ రౌతు కోళ్ల చెక్ డ్యాము శిథిలావస్థకు చేరుకున్నది, పూర్తిగా శిథిలమై పోయింది కానీ ఏ ఒక్క ప్రభుత్వ అధికారి గానీ ఏ ఒక్క ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గాని స్పెషల్ ఆఫీసర్లు గాని ఆ పరిధిలోకి వెళ్లి అక్కడ చెక్ డ్యాము ఉన్నది, దాని ద్వారా ప్రజలకు నీరు అందించవచ్చు అనే విషయాన్ని ఆదమరిచారు. గత నైజాం కాలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చెక్ డ్యాము ఇప్పుడు పూర్తిగా ఇసుకాసురుల స్వహస్తాలతో కూల్చివేయడం జరిగింది ఉన్నంతకాలం ఇక్కడ ప్రజలకు పంటలు సుభిక్షంగాగా పండినాయి కానీ ఇప్పుడు బావిలో, బోర్ లో గ్రౌండ్ వాటర్ లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు దయచేసి ప్రభుత్వం వారు ఇప్పటికైనా స్పందించి ఈ ఇసుక ఆగడాలకు అడ్డుకట్టల వేసి ఏటిపైన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెక్డాములలో నీరు నిలిచే విధంగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉండదని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఖమ్మం జిల్లా గౌడ సంఘం కార్యదర్శి గా వంగా సుభాష్...





**పెనుబల్లి, జనవరి 19, ప్రజాజ్యోతి :**



పెనుబల్లి మండలం వంగా ముత్యాల బంజర గ్రామానికి చెందిన వంగా దామోదర్ రావు పెద్ద కుమారుడు అయిన వంగా సుభాష్ ను ఖమ్మం జిల్లా గౌడ సంఘం కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం కోశాధికారి వంగారవిశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వంగా సుభాష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గౌడ సంఘం కార్యదర్శిగా తనను నియమించడం ఎంతో ఆనందంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పని చేసి ఖమ్మం జిల్లా గౌడ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ అవకాశం కల్పించిన గౌడ్ సంఘం రాష్ట్ర కోశాధికారి మా సోదరులు వంగా రవిశంకర్ గౌడ్ కు నా ప్రత్యేక కృతజ్ఞతలు, కీర్తిశేషులు మా తాతయ్యలు స్వతంత్ర సమర యోధులు వంగా సుబ్బయ్య, వంగా సీతారామయ్య అశిశులతో, గౌడ సంఘం పెద్దల ప్రోత్సాహం తో గౌడ సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని ఖమ్మం జిల్లా గౌడ సోదరులకు తెలియజేస్తున్నాను అని అన్నారు. తనతోపాటుగా ఖమ్మం జిల్లా గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గా వంగా చంద్రశేఖర్ గౌడ్ మరియు గౌడ్ సంగం జిల్లా ప్రతినిధి గా బజ్జూరి వంశీ గౌడ్ లను నియమించినట్లుగా తెలిపారు.